# పర్వర్టెడ్?

చక్రవర్తి

'విజ్జీ'నీ బాబునీ బస్‌లో కూచోబెట్టి అతికష్టంమీద టిక్కెట్ సంపాదించి జనాన్ని తోసుకుంటూ బస్‌లోంచి బయటపడ్డాను. విజ్జీ కూచున్న సీటుకి వెనకా ముందూ కూచున్న ప్రయాణీకుల్ని మరోమారు చూశాను; ఆఖరుసారిగా జాగ్రత్త చెబుతూ అది 'ఎక్స్‌ప్రెస్' బస్సు; విజ్జీ, బాబూ గుంటూరు వెడుతున్నారు. ఈ ఐదేళ్ళ వైవాహిక జీవితంలో ఇదే ప్రథమం వీళ్ళనిలా ఒంటరిగా పంపడం. బాబుకి నాలుగేళ్ళు వెళ్ళినయి వాడికీ టిక్కెట్టు తియ్యాలి న్యాయంగా కానీ వాళ్ళమ్మ మటుకు అందుకు ససేమిరా ఒప్పుకోదు. వాడికి సకలసేవలూ, తన వళ్ళోనే అవుతుంటాయి కనుకా వాడిమూలంగా తననిద్ర భంగం అవడం అలావుంచి కనీసం స్థిమితంగా కూచోనుకూడా కుదరదనీ, ఆ బాధంతా తానుపడుతుంది గనుక ప్రత్యేకించి టిక్కెట్టు తియ్యక్కరలేదనీ ఖండితంగా చెప్పింది. అంతగా కండక్టరు పేచీపెడితే తాను చూసుకుంటుందట ధీమాగా కూచుంది నాకు అనుమానంతీరక వాడికేసి చూశాను. వాడంతకన్నా దొంగ కళ్ళొట్టుకుని వాళ్ళమ్మ వొడిలో కూచిలా వొదిగిపోయాడు మరోమాటు హెచ్చరించాను – బాబుకి కూడా అని. విజ్జీ చుఱ్ఱుమని చూసింది

నాకు జాలివేసింది; వెలుగుతున్న సిగరెట్ అవతల పారేసి చకచకా నడిచివెళ్ళి రెండుమూడు రకాల బిస్కత్తులూ పళ్ళూ, చల్లని గోల్డ్‌స్పాట్ తీసుకుని బస్‌ని సమీపించాను అవితీసుకుంటూ ఎందుకిలా తగలేస్తారు అంది తన మామూలు ధోరణిలో – తతిమ్మా జనం మమ్మల్ని గమనించడంవలన మరేమీ పొడిగించలేదు విషయాన్ని.

డ్రైవరు సీటులోకి ఎక్కాడు – హారను మోగించాడు; కదుల్తున్న సూచనగా.


'ఇల్లుజాగ్రత్త, వేళపట్టునితిండి. చాకలిపద్దు అలమరలో, దేవుడి పటంవెనక పెట్టాను నేవచ్చేంత వరకూ మళ్ళీదానికి బట్టల వెయ్యకండి. లెట్రిన్‌కి వెళ్లివచ్చాక మళ్ళీ తాళంవెయ్యడం మర్చిపోవద్దు ఎవరయినా వెళ్ళి పాడు చేస్తారు. అసలువిషయం మేము లేంగదా; అని పాలుతగ్గించేరు. మళ్ళీమనం వచ్చాక ఛస్తేపొయ్యేడువాడు అసలే వేసంకాలం – తోడుపెట్టించి పంచదార వేసుకుతినంది – మీకిష్టం కదా: ముఖ్యంగా పనిమనిషి.......

'అబ్బబ్బనాకు చాన్సు ఇవ్వవేం ఎంతసేపూనీగోలే; ఇవ్వన్నీ ఇంటి దగ్గర లక్షమార్లు చెప్పావుగదా, ఇదిముఖ్యం. ఇదిముఖ్యం. అంటూ నువ్వుచెప్పేదాంట్లో ముఖ్యంకానిదేదీ అని

'పిల్లడికి అదేపనిగా పెట్టకు. రాత్రిప్రయాణం ఒకటి. సిక్కుడబుల్ వర్కు అవుతుంది అన్నాను – వాడునేతెచ్చిన పాకెట్లుపై చేస్తున్న దాడి చూడలేక.

'మీకెప్పుడూ వాడిమీదే దృష్టి చిన్నవెధవ.వాడు అసలు ఏపిసరూ తినడనేనాబాధ, – అంటూవాణ్ణి అక్కునచేర్చు కుంది. డ్రైవరు బస్సుని మెల్లిగా ఈడ్చి ఈడ్చి రోడ్డెక్కించాడు.

తిరిగిస్కూటర్‌పైవస్తూన్నప్పుడు సెకండుషోకి వెడితేనో అని ఆలోచనవచ్చింది అమ్మో వెళ్ళనని మాటిచ్చాను విజ్జీకి. మాటతప్పడం ఈఐదేళ్ళ సర్వీసులో ఎన్నడూజరుగలేదు – సరే, రీడింగురూము ప్రక్కగా కిళ్ళీకొట్టువద్ద నైటు లిటరేచరు దొరుకుతుంది వాళ్ళు వీళ్లు తెచ్చుకుంటుంటే పెద్దమనిషితరహాగా చూసీ చూడనట్టు తిరగేసి. మందలించి. నాపనినేను చూసుకోడమే నావంతు నాకుగా నేను ఎన్నడూ ఇలాంటివాటికి ఒక్క పైసా వెచ్చించలేదు అరక్షణం ఆలోచించి ఠక్కున ఒకనిర్ణయానికి వచ్చి బండి అల్లంతదూరాన ఆపి నేనుఇతరులెవర్నీ గమనించకుండా గమనిస్తే అగమనికలో నేను దొరికిపోగలను టకటకమని ఎట్రాక్టివ్‌గా వున్ననాలుగు ఎడిషన్లు కొని దినపత్రికలో జాగ్రత్తగా చుట్టి బయటపడ్డాను. మూడునిముషాల్లో ఇల్లు చేరాను. తాళంతీసి గ్రంథరాజంబులను దిండుకింద పదిలపరచి,




ఓమాటు ఇల్లంతా తిరిగి చూసివచ్చాను తోచక ఎంతో పరిశుభ్రంగా ఎక్కడి వస్తువులక్కడ అమర్చబడి ఏకొత్తవారయినా దేనికీ వెతుక్కోనవసరంలేని విధంగా సర్దడం విజ్జీ యొక్క ప్రత్యేకత టైము తొమ్మిదికి ఇరవై నిముషాలుంది ఫ్లాస్కులో పాలు గ్లాసులోకివంపి బోర్నవిటా కలుపుకుని మంచంమీద కూచున్నాను, నెమ్మదిగా గ్లాసుఖాళీచేసి. తొలిచేద్దాం ఏపిల్లిగాని తిరగదోస్తుందని బాత్రూమ్ వేపు వెళ్ళాను. తలుపు టక టకమని చప్పుడు. పక్కింట్లో నేమోఅని సరి పెట్టుకున్నాను. తిరిగివచ్చేసరికి మన తలుపేమహ జోరుగా బాత్తున్నారు ఎవరోగాని. కార్నరు లైటువేసి కిటికీలోంచి తొంగిచూశాను ఆశ్చర్యం – రామనాథం మామయ్య.

అరె, విజ్జీ ఇలావెళ్ళింది, ఇంకా గంటయినా కాలేదు ఏవిటి ఇదంతా అనుకుంటూ విసుగ్గా వెళ్లి తలుపు తీశాను కులాసా నటిస్తూ పలకరించాను

'అమ్మలూః అంటూ లోపలికి చూసి. కాసి నిమంచినీళ్ళు పట్టామ్మా అని ఈజీచెయిర్లో వారి గారు. విజ్జీని ఇంతకు ముందే గుంటూరు బస్సెక్కించాననీ- నాకు సెలవుదొరక్క వెళ్ళలేదనీ చెప్పి మంచి నీళ్ళందించాను. ఒక్క నిముషం 'హయ్యో' అన్నట్టు మొహంపెట్టి - నీళ్ళు గడగడా తాగారు. తాను తిన్నగా మద్రాసు నించేనట, తనభోజనం గురించి గాభరా పడక్కర లేదట రాత్రిళ్ళు తినడం మానేశారట'. నాతోఎప్పుడో

గాని మాట్లాడరు. అన్నీ విజ్జీతోనే.. తానే చెప్పాలి నాకు తిరిగి. తప్పనిసరిగా చెప్పకుపోతున్నారు-" అదేదో మందు మోతాదులవారీగా గంటగంటకీ వేసుకోవాలట. చెంబుతో మంచినీళ్ళు మంచంవద్ద పెట్టమనీ - ఫాను కావాలనీ" చెప్పారు. విజ్జీ డ్యూటీ నాకు పడింది. తనే గనుక ఉంటే ఈపాటికి బాబాయి, బాబాయి అంటూ నానా హడావిడి చేసేది. సరే నా గదిలోనే సీలింగు ఫాను ఉందిగనుక మరో మంచం వేసి అక్కడే అన్నీ ఏర్పాటుచేశాను. నాకు ఎందుకోగాని చెడ్డ కంపరంగా ఉంది. పనిమనిషిలాంటిది ఇంటో మెదులుతున్నా నాకు తోచదు ఒక్క విజ్జీతప్ప. ఒక చుట్టం గాని పక్కన కూచుని భోంచేయాలన్నా అసహ్యం అవతలవాళ్లతో అవసరాన్నిమించి మాట్లాడాలంటేచిరాకు ఇవన్నీ తెలిసి విజ్జీ ఏదీకూడా నా వరకు రానీకుండా సర్దుకుపోతుంటుంది. విజ్జీతోడి జీవితం నాకు స్వర్గమయం. మా దైనందిక కార్యక్రమాల్లో కర్తనుమాత్రమేనేను కర్మ క్రియా అంతా విజ్జీయే ఎత్తి పెట్టినా, తిట్టినా, ఎవరిని రమ్మన్నా, పొమ్మన్నా తానే చూసుకుంటుంది నాకు మటుకు ఆఫీస్‌నించి ఇంటికి వస్తూనే అన్నీ సిద్ధంచేసి ఆ నాటి కార్యక్రమం పూసగుచ్చినట్టుచెబుతు నేను రెస్పాన్సు చూపినా, చూపక పోయినా తన ధోరణి మటుకు మార్చుకోదు. ఎప్పుడైనా, ఏదయినా ఒకవిషయం వింతగా తోచినదైతే మురిపెంగా తనకి చెప్పాలనిచూస్తే ఎలా సేకరిస్తుందో - ఏమో నాకంటే ముందుగా ఇదివిన్నారా; అంటూ మొదలెడుతుంది అందుకే నేను కావాలని ఈరకం నిర్లిప్తతకి అలవడ్డాను.

ఆయన నెమ్మదిగా తన స్థూలకాయాన్ని మంచంమీదికి చేర్చి చుట్ట ముట్టించారు అసలు ఇతని 'ఉత్తరం' గురించికదా విజ్జీని ఎన్నడూ లేంది అలా పంపవలసి వచ్చింది. తన కొడుకు ఒకడున్నాడనీ - మంచి అమ్మాయిని, విజ్జీలాంటి దాన్ని మా బంధువుల్లో ఉంటే చూపించమనీ - ఎప్పుడో ఒకరోజున మాటల మధ్యనే అన్నాడు. మేము అంతగా ఆమాటకు ప్రాధాన్యత నివ్వలేదు ఆ నాడు వారంరోజులనాడు అదే మాట తిరిగిచెబుతూ - పిల్లవాడు పిల్లనిచూస్తాడు - ఎవరైనా ఉంటే చూడండి'. అంటూ రాశారు. ఆ

సమయానికి 'శారద' వద్ద ఇక్కడే వుంది. వాళ్ళ అమ్మాయి రాజేశ్వరి తలంపుకు రాగా-

ఈ సంబంధం ఖాయం చెసుకో దలచి- అవకాశాన్ని జారవిడువక, 'నాయనా ఇవి చేతులు కావు బాబూ; కాళ్ళు అంటూ రెండు చేతులూ పట్టుకు ఊపేసింది. నాకు అలాంటి అనుభవం అదే మొదటిది. అసహాయంగా విజ్జీవంక చూశాను 'మరేం ఫరవాలేదంటూ నాకు చేతో సౌంజ్ఞ చేసి, 'ఆ విషయం నాకు వదలండక్కా' అని ఆమెకు అభయమిచ్చింది. ఆ వెంటనే ఠక్కున నా చేతులు వదిలి విజ్జీని కావలించుకుంది. దాని పర్యవసానం ఆరాత్రే విజ్జీతో అన్నీ మాట్లాడుకుని వదన వెళ్ళిపోయింది. ఏర్పాట్లన్నీ విజ్జీ ఉత్తరాలమీదేచేయించింది ఫలానా రోజుకల్లా పిల్లవాణ్ణి తీసుకుని రామనాధంగారు వెళ్ళాలి. అక్కడ విజ్జీ కూడా ఉంటుంది పిలని చూశాక నచ్చితేస రేసరి. విజ్జీ ఉద్దేశంలో నచ్చక పోడమంటూ ఉండదట - నిజానికి ఈరామనాధంగారు బాబాయీకాడు ఆ 'శారద' అక్కాకాదు కేవలంమాట మన్నికకోసం కలిపిన వరుసలు. కానీ ఈపెళ్లిగనుక జరిగితే తామిద్దరినీ అందలమెక్కిస్తారువీళ్ళంతా అని విజ్జీ ఊ........ ఇదైపోతున్నది. నేనూవస్తానని విజ్జీ మనసారా కోరింది. నాకు అస్సలు వీలయిందికాదు. ప్రస్తుతం మేము అద్దెకుంటున్న ఈ ఇల్లు ఈయన గారిదీ ఈవిశాఖలో ఇంతచవుగ్గా ఈ ఇల్లు దొరకడం మాఅదృష్టం. నాలుగు వాటాలుగల ఈఇంట్లో ఐదేళ్ళనాడు విజ్జీని తీసుకుని ఒక శుభముహూరాన కాలు బెట్టాను. మాకుఎంతో అదృష్టాన్నిఅన దాన్ని అందించింది ఈవాటా బాబుపుటిన కొత్తలో కాబోలు ఈరామనాధంగారు ఒకమూల గదిలో అదేదో జబ్బుతో బాధపడుతూ కొన్నాళ్ళున్నారు. మిగతా ఎవరూఇతన్ని పట్టించుకునే వాకుకాదు. విజ్జీ తనసహజమైన జాలి ,ప్రేమ, ఔదార్యం అన్నింటినీ కలిపిఇతనికి సేవలుచేసి, పథ్యాపథ్యాలు చూసింది అతనికి అవసరానికి అన్నీ అమర్చి కన్నబిడ్డలా చూసుకుంది. ఆ ఆదరింపులోని ఆత్మీయతకు కరిగిపోయిన ముసలాయన 'అమ్మలూ' అని నిండుగా పిలిచేవారు. వెలితి పడకుండా 'బాబాయి' అంటూ తిరిగి వరస కలిపిన విజ్జీ; నన్నూ 'మామయ్యా అని

పిలవండి' అని తేల్చి చెప్పింది. నేనూ నా ఇన్సూరెన్స్ ఉపయోగించి రకరకాల డాక్టర్లకు చూపించి కొంతవరకు బాగు చేయించాను. చివరకి తనవాళ్ళు మద్రాసులో ఉన్నారంటూ అక్కడికి పంపించమని కోరాడు అతని కోరికపైనే ఈ నాలుగు వాటాల అద్దె వసూలు చేసి బ్యాంకులో కట్టేవాళ్ళం ఈ వసూళ్ళు చేయడం, కొత్త వారిని దించడం, పాతవారిని పంపడం వగైరాలతో అందరూ ఇల్లు మాదేనని అనుకునేవారు మాది కాదంటే అద్దెలవారితో ఉన్న గొడవలు రుచి చూశాంకనుక ఖచ్చితంగా మాదేనని అందరితో చెప్పడం మొదలెట్టాం. మాకు లోగడ ఎన్నడూ ఈ మామగారికి ఒక కొడుకు ఉన్నాడని తెలియదు.

విజ్జితో నేను అదే అన్నాను అం చాల్లెద్దురూ. మనం మహా అర్నెల్లు అతని అలనా పాలనా చూశాం అదీ నిత్యరోగంతో. ఆ వివరాలు మనకి అవసరం లేకపోయినయి - ఆతర్వాతయినా మన 'బాబిగాడి యోగక్షేమాలు కోరుతూ అతనే అప్పుడప్పుడూ రాసేవారుగాని మనం ఎన్నడూ తిరిగి జవాబులైనా ఇచ్చామా' అంది.

అవును-అదీ నిజమే. ఉత్తరాలు ఎక్కడినించయినా రోజూ రావాలని కోరుకుంటాను నేనుమాత్రం నెలకొకటీ రాయను. నాకు ఇదొకజబ్బు. శారద వదినగారి భర్త ఒక కంట్రాక్టరు విజ్జి వాళ్ళ ఇల్లుకూడా అతనే కట్టించాడట అతను ఒక లారీ ప్రమాదంలో పోయారు పాపం. అతని తాలీకు ఇన్సూరెన్సు వగైరా అంతా తెచ్చుకుని విజ్జి వాళ్ళఅమ్మ దగ్గర దాచిందట శారద భర్త గతించేసరికి రాజేశ్వరికి ఐదేళ్ళు. మరోపాప కడుపులో ఉందట. 'మా తల్లిదండ్రులు మీరే' అని శారద విజ్జి వాళ్ళ అమ్మా నాన్నగార్లతో అనేదనీ, వాళ్ళూ సొంతబిడ్డలాగే చూసుకునేవారనీ విజ్జి చెబుతుంటుంది విజ్జికి మటుకు రాజేశ్వరి అంటే ఎంతో ప్రేమ. అంతటి అందగత్తె మరి ఉండబోదని ఎన్నోమార్లు నాకు చెప్పినగుర్తు. శారద డబ్బుని ఇంతకింతచేసి ఒప్పజెప్పారట. ఆ అభిమానంతో శారద స్వంతచెల్లిని చూసినట్టుగా విజ్జిని చూసుకుంటూ ఈవిశాఖకూడా ఎన్నోమార్లు వచ్చి వెళ్ళింది నన్నో

బాబూ' అని పిలుస్తుంటుంది. ఎంతో చనువుగా.

ఇహనేం విజ్జికి కొత్తగా ఒక తమ్ముడు దొరికాడు అక్కడ రాజీ రెడీగావుంది ఈపెళ్ళి జరిపించి కథానాయకిలా క్రెడిట్ కొట్టాలని చూస్తున్నదిలా ఉంది; ఇంతకీ విజ్జి రాసిన ఉత్తరం రామనాథంగారికి అందిందా లేదా? పెళ్ళికొడుకు వెడుతున్నాడాలేదా చూపులకి? అసలు విజ్జి ఎందుకు గుంటూరు వెళ్ళిందో అనయినా అడగరేమి? అదే.... నాకేమీ ఇలాంటివిషయాలు పనికిరావు అందులో పెళ్ళి ఖబుర్లు అసలుగిట్టవు అయినా తప్పని సరిగా ప్రశ్నవేశాను తూచి తూచి

'పెళ్ళి ప్రయత్నంమీదే కదా! మీ, ఈ, ప్రయాణం?'- అని.

'మరిదేనికను కున్నావు? పెళ్ళి కొడుకు అమ్మలు జాబుచూశాక

'నేనుఒక్కణ్ణే వెడతాను. మీరు రానవసరంలేదు; అన్నాడు - మరి నేనెందుకు? అఖ్ఖరలేదని, ఇటు వచ్చాను. అమ్మలు ఇంతవేగంవెడుతుందనుకోలేదు - కట్టాఖ కూడా ఎవరో స్నేహితుడు రావాలట. వాణ్ణికలుపుకుని ఎల్లుండి బయల్దేరుతున్నాడు ఈలోగా అమ్మలుతో ఒక విషయం చెప్పాలని వచ్చాను. 'ఇదిముందుగా తెలిస్తే మంచిది' అని ఆగారు,

నాకు కనీసపు అదుర్దా అయినా కలగలేదు. ఆ 'ఒక విషయం' తెలుసుకోవాలని ఏముంటుంది. మామూలుగా, కట్నాలు, లాంఛనాలు, పెళ్లిఖర్చులూ బంగారం - ఇలాంటివి నాకంటే విజ్జి వింటేనే బాగుంటుంది అనుకుని - "మరేం ఫరవాలేదు మీ అమ్మలు వచ్చాకే చెప్పండి" అని ముగించి అవుతలికి వొత్తిగిలి పడుకున్నాను.

"పెళ్లికొడుకు ఎల్లుండి వెళుతున్నాట్ట- ఇహనేం విజ్జి రేయో, పగడో తేల్చుకుని మరీ వస్తుంది. నా బుఱ్ఱకి ఎక్కదు అంతవరకే నా తత్వం బాగా తెలిసినవాడవడం వలన మరేమీ పొడిగించకుండా ఆ వెలిగించిన చుట్ట తాలూకు పొగతో గది నింపడం మొదలెట్టారు

విజ్జిసాహచర్యంలో ఒక మితానికి అలవడిన నేను దేనిగురించీ అతిగా యోచించను - తర్కించను

ఇందాక దాచివుంచిన వాచికాలు పరికించాలన్నా అదుర్దా అధికమైంది నిద్ర నటిస్తూ కళ్ళు తెరిచీ తెరవకుండా పక్కకి చూశాను. దొరలు పీచ్చి జానెడు చుట్ట, ఠీవిగా, నిటారుగా పెదాలమధ్య నిలిచి పొగ చిమ్ముతోంది. ఇహ లాభంలేదని మెల్లిగా ఒక పుస్తకంపైకిలాగి చూడ్డం మొదలెట్టాను క్రమంగా పేజీల వెంట పరుగుపెట్టాల్సి వచ్చింది. చిత్ర విచిత్రమైన భంగిమలలో, అనేకానేక సుందరస్వప్నాలకు ప్రతీకలుగా నిల్చిన దృశ్యాలు; చిత్రించబడినవి కొన్ని, ఫోటోలు మరికొన్ని- తదనుగుణంగావ్రాయబడిన వ్యంగ్యమైన వ్యాఖ్యానాలు; నా ఉనికినే మంచి పజేస్తూ తమలో లీనం చేసుకున్నాయి

ఉన్నట్టుండి నా వెనగ్గా చిన్న నవ్వు విన్పించి ఇటు తిరిగాను. దిండుకిందనుంచి ఎప్పుడు లాగాడో మిగతా పుస్తకాలు పసందుగా తిరగేస్తున్నాడు వృద్ధ మహాశయుడు నాకు ముచ్చెమటలు పోసినయి. గుండెల్లోంచి అతిశీతలమైన పదార్థమేదో వెలికివచ్చి సదగు చమటల్ని పరామర్శిస్తున్నట్లుగా శరీరం మంచులా బిగిసింది. కొన్నిక్షణాలు గడిచాక - అవీ - మా అఫీసులో.. కుఱ్ఱాళ్ళు - వర్క్ మానేసి.... ఊరికే ఇదవుతుంటే.... వాళ్ళని... అటకాయించి.... సర్దిచెప్పకోడం; నామటుకు నాకు - మూలుగులా ధ్వనించింది-

అవతలివ్యక్తి అదే ధోరణిలో పేజీలు తిరిగేస్తూ, గుఫ్ గుఫ్మని పొగవదుల్తూ. ఒక కాలువిలాసంగా ఊపుకుంటూ 'అబ' గా చూస్తున్నాడు-

నాకు ఈగండం గడిచేదిలా అగుపించలా. లేచిచెంబులోంచి ఒహ గ్లాసునీళ్లు వంపుకుని తాగి తెచ్చిపెట్టుకున్న గాంభీర్యంతో 'వాటిమాటకేంగాని ఇందాక ఒక విషయం చెబుతానన్నారు; నిద్రరావడంలేదు చెప్పండి మామయ్యా; అన్నారు. పదిసముపాలు అలాగే తిరగేసి వాటిని, బొత్తిగా పేర్చి తనదిండుకింద చేర్చుకుని నావంక నిశితంగా చూశాడు. ఆచూపుకి అర్థం నాకిప్పటికీ బోధపడలేదు

గతస్మృతులు నెమరుకు వచ్చినవాడిలా హుషారుగా లేచి ఫాను స్పీడు మార్చి పెద్దలైటు తీసి బెడ్

లైటు వేసి, ఒక్క మోతాదు – మందు వేసుకుని ఇన్ని నీళ్ళు తాగారు. ఈ లోగా నేను ఇంకాస్త సర్దుకుని విషయాన్ని పూర్తిగా మళ్ళించే ధోరణిలో 'మీవాడు ప్రస్తుతం ఏం చేస్తున్నాడంటారూ!' అని ప్రశ్నించాను.

రామనాథంగారు మరి నేనడిగిన మాట విన్నారో లేదోగాని – "నువ్వు నాతో ఒక మాటు మద్రాసు రాగలవా?" అని అడిగారు.

"నాకు సెలవు దొరకడం మహా కష్టమండి" – అన్నాను

ఆరిపోయిన చుట్టను మళ్ళీ వెలిగించి – మావాడు – అదే పెళ్ళికొడుకు – పేరు 'గిరిజాప్రసాద్' నీ ఈడువాడే ప్రస్తుతం ఏ ఉద్యోగం లేదు. వ్యాపారంలోనే స్థిరపడాలని వాడికీ, వాడి తల్లిదండ్రులకీ కోరిక నీకుమల్లేనే డిగ్రీ పుచ్చుకున్నాడు. అయితే నీలాంటి పిరికివాడు కాదు ఇటువంటి చెత్త సాహిత్యం మావాడి గదినిండుగా లభ్యమవుతుంది. ఏ పనికి నీమాదిరి భయపడడు. నీకు "అమ్మాయితో డిడే లోకం" వాడికి అలాంటి "బొమ్మలు ఎన్నో – మరింకెన్నో. అందుకే వీలయినంత త్వరగా ఒకింటివాణ్ణి చేయాలని నా ఆశ; అని ఆగారు. నాకు ఒక చిన్న అనుమానం వేసింది. రామనాథంగారికి చాలా ఏళ్ళకిత్రమే భార్యా వియోగం కలిగిందని గుర్తు. తల్లిదండ్రులు అని ఇందాక మాటల మధ్యన అన్నారు. అదే – అడిగాను – కొన్ని క్షణాలు మౌనంగా ఊరుకుని 'గిరిజ నా కొడుకు కాదోయి! నా తమ్ముడు రంగనాథం కొడుకు ఒహ చిన్నకారణం వాణ్ణి నేనే పెంచి పెద్దచేశాను. వాడికీ తెలీదు నేను పెద్దనాన్నని – మొన్నటివరకూ. అని అన్నారు. నాకు ఎన్నడూ లేంది – విజ్జీ తప్ప ఎవరు చెప్పినా రుచించని ఖబుర్లు ఈవేళ చాలా ఆసక్తికరంగా వినిపిస్తున్నాయి. నేనే అడిగాను మళ్ళీ

'ఆ చిన్నకారణం నేను తెలుసుకోవచ్చునా?' అని అదే నేను చెప్పవచ్చింది కానీ నీతో కాదు అమ్మాయితో. ఒక పురుషుడిగా ఆమె కన్నా అధికుడవే అర్జునాపరుడిగాను శరీరదార్ఢ్యంలోను. విద్యావిషయిక విజ్ఞానంలోను, ఉద్యోగరీత్యా వచ్చిన హోదా, హుందాతనంలోను, అనుభవంలోను అన్నింటా నీదే అగ్ర తాంబూలం. కానీ లోకజ్ఞానం

మాటుకూ అటుదారికి అందిపిన్న వయస్సులోనే అలవరుచుకుని ఎన్నో మరెన్నో పలకాలు అవసరానికి అనుగుణంగా మనకిస్తుంటారు మనకు సన్నిహితంగా వుంటూ, హితవు చెబుతూ, సహనాన్ని స్నేహాన్ని ప్రదర్శిస్తూ అణకువలోనే అరిందాతనాన్ని చూపెడతూ, ఆరాధిస్తూనే, అర్థిని కోరుతూ, కీర్తిస్తూనే కార్య సాఫల్యం చేసుకుని, అజ్ఞను, వినమ్రంగా మార్చి చెప్పగల వివేకం వారికి వెన్నతో పెట్టిన విద్య - అసలెందుకు నాకు ఎందుకో చాలా పట్టుదల అనిపించింది ఈరోజు హుషారుగా సిగరెట్ వెలిగించి చెప్పండి మామయ్యా - గిరిజ తల్లిదండ్రులెక్కడ?' అని అడిగాను.

* * *

రాత్రి సమయం. ఇద్దరికీ నిద్ర రాని అవస్థ; నేను అలిగినతీరూ, బహుశా మునలతను కరిగిపోయి ఉంటారు చెమర్చిన కళ్ళు గమోటు అద్దుకుని ఉపోద్ఘాతంగా ఇలా అన్నారు

నేటిసినిమాలు చూడు క్రైమూ, సెక్సూ, స్టంటూ; అన్నీ కలగా పులగంగా చూపించి ఆఖరున ఇంత నీతిని వదిలి పెడతారు - అదేవిధంగా అంతా చూసి ఆఖరున ఆనీతికోసం వెతుక్కుంటాం, సహజంగా చివరికి మనమనస్సులో మెదిలేది అసలంచి మాత్రమే. ఆధ్యాత్మిక చింతన మనిషి మనుగడకి అడ్డుపుల్లలు వేస్తున్నంతకాలం మనిషిలో మంచికి ఏమాత్రం థాకాలేదు -

సంఘం. చట్టం సరిదిద్దుతున్నంత కాలం, వ్యక్తికివచ్చిన ఇబ్బందిలేదు-"

దూరాన గూర్ఖావాడి విజిలు విన్పించింది. రోజూమేము పడుకునే టైమిది కానీ ఇవ్వాళ నిద్ర ఏమయిందో ఏమో.............. మామయ్య ఫిలాసఫీ 'ప్రమాదవనలో' నిదాటబోయి వెనక్కి తిరిగింది. నేను వేసిన ప్రశ్నతో; నాకు ఏందుకో అడగాలనిపించింది.

'సినిమా వ్యాపారం కాదుగదా! 'గిరిజ' చేయబోయేది?

'చేయబోయేది కాదు - చేస్తున్నదికి అని సరిదిద్దారు.

నాకు ఎందుకోగాని మనసు అదోలా అయింది. నేనుగాని, విజ్జి

గాని ఎన్నడూ అడగలేదు - మద్రాసులో రామనాధంగారు ఏం చేస్తుంటారనే విషయం - ఆయనే చెప్పకుపోతున్నారు

"రంగనాధం,నేనూ అన్నదమ్ములం. ఇరవై రెండేళ్ళ క్రితం మద్రాసు చేరాము సినిమా తియ్యాలని. సరే, 'మా చిత్రం తొలికు 'హీరోయిన్' మాంచి వయసులో ఉంది అసలైన ఆడదాని కుండవలసిన హంగులన్నీ పుష్కలంగా వున్నాయి. దాంతో మనవాడు ఆమె వెంటబడ్డాడు. కొన్నాళ్ళ తర్వాత ఒకనాడు - కలిసి, 'వీడి పెంపకం నాకు భారంగా ఉంది అన్నయ్యా. వామీద ఏమాత్రం ప్రేమ మిగిలినా వీణ్ణి నువ్వు పెంచుకోమని' చీటీరాసి తెల్లారేప్పటికి మాయమయాడు. అప్పటికే ఆయాను ఒకర్తిని, నియమించాను పిల్లడిసంరక్షణ నిమిత్తం వాడికి పూర్తిగా ఊహతెలిసే సరికి కన్నతండ్రిగా నేను మిగిలాను - గిరిని రాచబిడ్డడిలా పెంచాను. అప్పటికే చిత్ర నిర్మాణంలో చాలా మార్పులు వచ్చినయి. అది తెలిసే దైవాధీనంగా భావించి ఒక చెత్త చిత్రాన్ని మరొక స్నేహితునితో కలిసి నిర్మించాము. మద్రాసులో పూలమ్మినచోట - - అన్నట్టుగా మిగిలాను చివరికి. ఆ దెబ్బతో ఆర్థికంగా అతి సామాన్యమైన జీవితంలోకి విసిరివేయబడ్డాను. గిరి మంచి చదువులో ఉన్నాడు వాడి చదువుకు ఏవిధంగా ఆటంకం రాకుండా చూసుకున్నాను. మా తమ్ముడు ఈ లోగా విశాఖలో తాను ఏదో వ్యాపారం చేస్తున్నాననీ, ఒకటి రెండు ఇళ్ళుకూడా కొన్నాననీ చెప్పి వెళ్ళాడు. కనీసం వాడైనా బాగుపడాలనుకున్నాను మనసారా. మరొక ఐదేళ్ళు అలాగే చిన్న చిన్న ఉద్యోగాలతో కాలక్షేపం చేశాను గిరిజకి పదిహేనేళ్ళు వెళ్ళినయి. వాడి పోషణలో ఏమాత్రం లోపం చెయ్యలేదు అన్నానుకదూ! వాడు పై చదువులు చదవాలని కోరితే తమ్ముడి సహాయంతోనే విశాఖలో ఒక ఇల్లు అమ్మి వాడికి తగు ఏర్పాట్లు చేశాము. రంగడుమాత్రం తానే తండ్రినని ఎన్నడూ తన కొడుకు ముందు అనేవాడుకాదు. కొన్నాళ్ల అనంతరం వాడూ, ఆమె నావద్దకు వచ్చారు

(సశేషం)